18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 29 సెప్టెంబర్ 2024
పేజీలు 8

## విజయవాడ ఆర్డీవోగా కె.చైతన్య



**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా నిమితులైన కె.చైతన్య శనివారం నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. చింతూరు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇన్‌చార్జ్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగాను పని చేసిన కావూరి చైతన్యను సాధారణ బధిలీలలో భాగంగా విజయవాడ రెవెన్యూ డివిజనల్‌గా అధికారిగా నియమించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను సబ్ కలెక్టరేట్ ఏవో హేమ కుమారి, విజయవాడ సెంట్రల్ తహసిల్దార్ సూర్యారావు, సబ్ కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

# గొప్పకవి గుఱ్ఱం జాషువా



- తన సాహితీ సౌరభంతో సామాజిక రుగ్మతలను ఎదిరించిన విశ్వ మానవుడు
- కవి కోకిల గుర్రం జాషువా చూపించిన మార్గం అనుసరణీయం
- సమకాలీన సమాజం పోకడలకు అద్దంపట్టిన కావ్యం జాషువా రచించిన గబ్బిలం
- కవులు కళాకారుల భుజం తట్టి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ వెన్నంటి ఉంటుంది
- నలుగురికి గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని, సామాజిక ప్రయోజనం ఆశించి ఆయన రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కవి కోకిల, కవి విశారద, కళాప్రపూర్ణ గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కత్రి సంజీవరావు(శిఖామణి), దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి, టి.వరప్రసాద్, పి.రమణయ్యలకు గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్ వారిని ఘనంగా సత్కారించి అభినందనలు తెలిపారు. ఒక్కో పురస్కార గ్రహీతకు జ్ఞాపికతో పాటు 2

## ఎన్నో సంక్షేమ - అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### గనులు భూగర్భవనరులు ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి శనివారం స్థానిక 12వ డివిజన్ రైలు పేటలో ఇది మంచి ప్రభుత్వం

మిగతా 2లో...



## రాష్ట్ర వ్యాప్తంగా.. చేనేత ఎగ్జిబిషన్లు

- చేనేత కార్మికులకు, పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం
- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖమంత్రి ఎస్.సవిత 2

## ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన పూర్తి చేస్తాం

### కలెక్టర్ బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెలాఖరిలోగా ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన కార్యక్రమం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ● 2లో..



## భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి 2

(మొదటిపేజీ తరువాయి)



## ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన పూర్తి చేస్తాం

శనివారం ఉదయం సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఫ్రీ హోల్డ్ భూములపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారిగా పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పాల్గొని ఫ్రీ హోల్డ్ భూములపై జిల్లా పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ల స్థాయిలో ఉన్న 682 ఎకరాలకు ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన పూర్తయిందని, కొన్ని సమస్యల వల్ల ఆర్డీవోల స్థాయిలో ఉన్న 310 ఎకరాలు పెండింగ్ లో ఉన్నాయని, త్వరలో అవి కూడా పూర్తి చేస్తామని సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ భూ విభాగం పర్యవేక్షకులు నెల్సన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాలకు విజయవాడ నగరపాలక సంస్థ వారు చేసిన ఏర్పాటల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా దసరా ఉత్సవాలకు జరిగే ఏర్పాట్లను వన్ టౌన్ వినాయకుని గుడి నుండి మొదలుపెట్టి, రథం సెంటర్, కెనాల్ రోడ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ఉత్సవాలకు మొత్తం 26 ప్రదేశాలలో 32 లక్షల ప్యాకెట్ల త్రాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఎనిమిది ప్రాంతాలలో 150 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు, ఆరు ప్రాంతాలలో 6 క్లాక్ రూమ్స్ ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏ ఏ ప్రదేశాలలో ప్రజలకు సౌకర్యాలు అవసరం ఉంటుందో, ఆ ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు తయారు చేసిన ప్రణాళికలో ఉన్న ప్రదేశాలను పరిశీలిస్తూ ప్రజలకు అవసరమయ్యే ప్రదేశాలలో వసతులు ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. రత్నావళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్, జోనల్ కమిషనర్ వన్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఫలసాయం ఆదాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజశేఖర స్వామివారి ఆలయ ఆవరణలో గల 15 కొబ్బరి చెట్లకు బహిరంగ వేలం నిర్వహించగా 11 వేల రూపాయల ఆదాయం పెరిగింది. మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థాన ఆవరణలో శనివారం కొబ్బరి చెట్ల ఫలసాయం పొందేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఒకొక్కరూ 4 వేల రూపాయల చొప్పున ధరావత్తుగా చెల్లించి 5 పాటలో పాల్గోనగా 3 సంవత్సరాల కాల పరిమితికి 54 వేల రూపాయలకు హెచ్చు పాటదారునిగా పంచాయితీ వార్డు సభ్యులు పామర్శి నారాయణరావు పాటను కైవసం చేసుకున్నాడు. గతంలో 3 సంవత్సరాల కాలానికి 21 వేల రూపాయలు పాటను కొట్టివేయగా గతం కంటే సంవత్సరానికి 11 వేల రూపాయలు ఆదాయం పెరిగిందని, ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్పకవి గుఱ్ఱం జాషువా



(మొదటిపేజీ తరువాయి)

రూ.50వేల విలువైన చెక్కును ప్రభుత్వం తరఫున మంత్రి అందించారు.. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పెయింటింగును మంత్రి ఆసక్తిగా తిలకించారు. కవులు కళాకారులను భుజంతటి ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు వెన్నంటే ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిజ్ఞ రసజ్ఞులైన ప్రేక్షకులను ఉద్దేశించి మంత్రి కందల దుర్గేష్ మాట్లాడుతూ తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి, విశ్వమానవుడు గుర్రం జాషువా అని కీర్తించారు. నిరంతరం రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో సతమతమయ్యే తమకు ఆహ్లాదకరమైన జాషువా కవిత సౌరభాన్ని విని తరించే భాగ్యం కలగడం అదృష్టమని మంత్రి అన్నారు.. పద్మభూషణ్ గుర్రం జాషువా అద్భుతమైన సామాజిక కవి అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని,ఆయన అందించిన స్ఫూర్తికి పునర్ అంకితం కావాలని మంత్రి సూచించారు. నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా కొందరు ఉద్య మకారులు ఉద్యమాల ద్వారా ఎలుగెత్తిచాటితే, గుర్రం జాషువా తనదైన రీతిలో సాహితీ సౌరభంతో సామాజిక రుగ్మతలను ఎదిరించారని మంత్రి వివరించారు.. సామాజిక చైతన్యానికి పెద్దపీట వేసి సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేసిన మహానుభావులు గుర్రం జాషువా అని పేర్కొన్నారు.. గుర్రం జాషువా జీవించిన కాలాన్ని పరిశీలిస్తే సామాజిక వ్యవస్థను బాగు చేయడానికి తపించారని, తప్పును నిర్భయంగా చెప్పారన్నారు.. సాంఘీక దురాచారాలను అరికట్టాలన్న పరంపరను కొనసాగిస్తూనే, తన వారిలో ఉన్న ఇబ్బందులను సరిదిద్దాలని ముందుకు వెళ్లిన నిజమైన కవి గుర్రం జాషువా అన్నారు. నాడు ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని గుర్తించి వారణాసి విశ్వనాథుడికి 'గబ్బిలం' ద్వారా తన ఆవేదనను సందేశం రూపంలో నివేదించిన కవి గుర్రం జాషువా అని మంత్రి తెలిపారు. సమకాలీన సమాజం పోకడలకు అద్దం పట్టిన కావ్యం గుర్రం జాషువా రచించిన గబ్బిలం అన్నారు.. కాటికి వెళ్లాక పెద్ద చిన్న అనే కులాల తేడా లేదని, పేద ధనిక అనే తారతమ్యం లేదని అందరూ సమానం అనే భావనను కలిగించిన వ్యక్తి జాషువా అన్నారు.. గుర్రం జాషువా కవితలు మన జీవితాలను స్పృశిస్తాయి అని, మనిషి జీవితంలోని ఎత్తుపల్లాలను అంటరానితనమనే మనో వైఖల్యాలను వివరిస్తుంది అన్నారు.. తన ఆత్మ సంతృప్తి కోసమో, రచనలపై మక్కువతోనో జాషువా కావ్యాలు రాయలేదని, సమాజ శ్రేయస్సు, సమాజ హితాన్ని కోరి రచనలు చేసారని వివరించారు. 1964లో శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన జాషువా తన లాంటి ఎందరికో మార్గదర్శకులన్నారు.. తన రాజకీయ జీవితంలో తొలి పదవి శాసనమండలి సభ్యుడుగానే ప్రారంభమైందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. నేడు గుర్రం జాషువా 129వ జయంతిని భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో సాంస్కృతిక వారసత్వ కార్యక్రమాలను పునర్జీవింప చేయడానికి దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కళలు సాంస్కృతిక వైభవం పునర్జీవింప చేయడానికి తాము పునర్ అంకితం అవుతామన్నారు. సాంస్కృతిక సాహిత్య వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ఆంధ్రప్రదేశ్‌ను సాహితీ పరంగా, కళాపరంగా సుసంపన్నం చేయాలని భావిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసే స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. కళల పట్ల అభిరుచి ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో సాంస్కృతిక కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామన్నారు.. మన వారిని మనం గౌరవించుకోవడం ద్వారా మన గొప్పదనాన్ని ప్రపంచానికి తెలుపుతున్నామన్నారు.. ప్రతిభ ఎక్కడున్నా వెలికితీయడానికి ఏ రకమైన అడ్డంకులు ఉండవు అన్నారు. సామాజిక చైతన్యానికి అందరం కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా కవి సంచిక మాసపత్రిక 50వ సంచికను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. అందులో ఆధునిక కవిత్రయం శీర్షిక పేరుతో రాసిన కథనం బాగుందన్నారు.. కార్యక్రమంలో పాల్గొనడం తన లభించిన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి వాడ్రెవు వినయ్ చంద్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, భాషా,సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీనివాస్, పూర్వ సంచాలకులు మల్లికార్జున్ కవి కోకిల గుర్రం జాషువామపురస్కార గ్రహీతలు, శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్ లో ఏర్పాటుచేసిన హాండ్ల్యూమ్ బజార్‌ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చేనేత కార్మికులకు, పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా, ట్రెండ్‌కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నూతన డిజైన్లు రూపొందిస్తున్నామన్నారు. ఈ డిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా నేతన్నలకు శిక్షణిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచురల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం డిజైన్లు రూపొందించడమే కాకుండా నేతన్నలు తయారు చేసే వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు.

### చీరను కొనుగోలు చేసిన మంత్రి

అంతకుముందు మంత్రి సవిత...హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి...ఎక్కడి నుంచి వచ్చారు...అమ్మకాలు సాగుతున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగుళూరు, చెన్నై, బికనీర్ సహా ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్ తో తయారు చేశారో అక్కడి ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖకమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు రంజన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో సంక్షేమ - అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం చివరి రోజు సందర్భంగా మంత్రి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు అత్యధిక మెజారిటీ ఇచ్చిన విషయం మంత్రి గుర్తు చేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. తమ ప్రభుత్వం ఒకటో తేదీనే వృద్ధులకు, వికలాంగులకు సామాజిక పించన్లు, ఉద్యోగులకు జీతాలు అందిస్తోందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం, ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పనుల కల్పనతో పాటు మున్సిపాలిటీలలో 15 ఆర్థిక సంఘం నిధులతో ప్రభుత్వం మ్యాచింగ్ నిధులు జత చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తొలుత మంత్రి తమ గృహం వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం సేకరించిన సరుకుల వాహనానికి మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ లో వరదల కారణంగా ముంపు ప్రాంతాల వరద బాధితులను ఆదుకునేందుకు గతంలో ఎన్నడు లేని విధంగా స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చారని అన్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి వరద సహాయక కార్యక్రమాలు చేపట్టిన తీరు ప్రశంసనీయం, వారికి బాసటగా నిలవడం అమోఘం అన్నారు. ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాల ప్రతినిధి వేము కోటేశ్వరరావు వరద బాధితులను ఆదుకునేందుకు ఇన్సురెన్స్ ఉద్యోగులు ముందుకు వచ్చారని, వంట పాత్రలు, దుస్తులు నిత్యవసర సరుకులు ఒక్కొక్కటి 3 వేల విలువైన కిట్‌లు 300 మంది వరద బాధితులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, ఇలియాస్ పాష, వెంకన్న, శ్రీరాములు, స్థానిక నాయకులు, ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త హోమం





**నందిగామ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల కొండపై కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదమైన లడ్డు ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి గత ప్రభుత్వం హయాంలో కల్తీ జరగటం వలన సనాతన హిందూ ధర్మ పరిరక్షణార్థం ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన విషయం అందరికీ విధితమే. దోష పరిహారార్థం నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆధ్వర్యంలో నందిగామ మండలం పల్లగిరి కొండపైన కొలువైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కుటుంబ సభ్యులు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ప్రాయశ్చిత్త హోమం నిర్వహించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యితో తయారుచేసిన స్వామివారి లడ్డు ప్రసాదాన్ని హోమంలో పూర్ణాహుతిలో స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం గత ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యితో చేయడం వలన స్వామివారికి అపచారం జరిగింది. ఈ విషయంపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షను ఆరంభించి రాష్ట్ర ప్రజల తరపున ఆ దోష పరిహార నిమిత్తం జనసేన పార్టీ శ్రేణులకు హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం నాడు నందిగామ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి ప్రాయశ్చిత్త హోమాన్ని నందిగామ మండలంలోని పల్లగిరి కొండపై కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. ధర్మో రక్షతి రక్షితః అనే మాటను అనుసరిస్తూ, ఏ మత విశ్వాసాలకు విఘాతం కలిగించిన జనసేన పార్టీ తప్పక న్యాయం కోసం పోరాడుతుందని తెలియపరచడానికి మా అధినేత పవన్ కళ్యాణ్ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించమని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గం శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టి అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, నందిగామ నియోజకవర్గం మండలాధ్యక్షులు వడ్డెల్లి సుధాకర్, నాయిని సతీష్, కుడుపుగంటి రామారావు, నందిగామ టౌన్ అధ్యక్షులు తాటి శివకృష్ణ, చందర్లపాడు మండల ఉపాధ్యక్షులు పురంశెట్టి నాగేంద్ర, కంభంపాటి రమాదేవి, చలమల సౌందర్య, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వివాహిత పై దాడి డబ్బు నగలు చోరీ



**పెడన మేజర్ న్యూస్:** వివాహిక పై దాడి చేసి ఆ ఇంట్లో ఉన్న డబ్బు నగలను దోచుకెళ్లిన సంఘటన పట్టణంలో జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం స్థానిక పదవ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో నున్న చంద్రశేఖర్ అనే ఒక ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్ నివాసం ఉంటున్నాడు. ఎప్పటిలాగానే తన విధులలో భాగంగా చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి వైద్యం చేస్తూ వస్తూ ఉంటాడు. శనివారం ఉదయం తన భార్య అత్తమాములతో కలిసి ఉంటుంది. ఆమె అత్త మామలు ఇద్దరు వృద్ధులు మామగారు సమీపంలో ఉన్న బడ్డీ కొట్టు వద్దకు వెళ్లారు. అత్తగారు చేనేతకు సంబంధించిన రంగునులను రాట్నంపై ఓడుకుతూ ఉన్నది. దీంతో ఒక మహిళ ఇంటి వద్దకు వచ్చి పాత బట్టలు ఏమైనా ఉంటే ఇస్తారా అని అడగడంతో ఏమీ లేవని సమాధానం చెప్పానని వివాహితీ వాపోయింది. అనంతరం ఒక వ్యక్తి ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడి తనపై కత్తితో దాడి చేసి డబ్బు నగదును అపహరించి పారిపోయాడని పేర్కొంది. ఇటీవల తన డ్వాక్రా గ్రూపుకు సంబంధించిన బ్యాంకు నుండి కొంత నగదును అప్పుగా ఇచ్చారని ఆ నగదును బీరువాలోనే పెట్టానని తెలిపింది. ఆ నగదు తో పాటు ఒక బంగారు నాన్తాడు చెవుల దిద్దులు వగైరా లాంటివి అపకరించుకుపోయాడని తెలిపింది. తనపై కత్తితో దాడి చేయగానే ఏం చేయాలో తెలియక భయభ్రాంతులకు గురయ్యానని వాపోయింది. ఆ సమయంలో ఒక్కసారి కేకలు వేయగా చుట్టుపక్కల వారు పరుగులు పెట్టుకుని వచ్చేసరికి దొంగ పారిపోయాడని తెలిపింది. దీనిపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై నరసింహమూర్తి జరిగిన విషయాన్ని తెలుసుకుని సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. గాయపడిన మహిళకు ప్రథమ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని పేర్కొన్నారు.



## మతం కంటే మానవత్వమే గొప్పది

**కృత్తివెన్ను సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా, స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ ల జయంతి, ప్రముఖ రసాయన శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ వర్ధంతి సందర్భంగా వారికి శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషుల్లో పెరుగుతున్న అమానవీయ మౌఢ్యాలను ఖండిస్తూ,మతం కంటే మానవత్వమే గొప్పదని చాటిన మహనీయుడు గుర్రం జాషువా విశ్వ నరుడని,భారత స్వాతంత్ర్య సంగ్రామంలో23 ఏళ్ల వయస్సు లోనే ఉరి కొయ్యను ముద్దాడిన భరతమాత ముద్దు బిడ్డ భగత్ సింగ్ అని, వారిరువురి జయంతి సందర్భంగా వారి సేవలను కొనియాడారు.అలాగే ప్రముఖ ఫ్రెంచ్ రసాయనిక శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వైద్య రంగంలో ప్రముఖుడని,ర్యాబిస్ వ్యాధికి వ్యాక్సిన్ కనిపెట్టిన లూయిస్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, యేసు బాబు, జె రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, జి.రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవత పద్యాల పోటీలో అశ్వరావుపాలెం విద్యార్థిని



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రపంచ స్థాయిలో గజేంద్ర, భాగవత పద్యాల పోటీలో అశ్వరావుపాలెం ఎం.పి. యు.పి స్కూల్ నుండి గురివిందపల్లి కీర్తన 7 వ తరగతి చదువుతున్న విద్యార్థి పాల్గోంది. భారత దేశ స్థాయిలో జరిగిన ఈ పోటీలలో 283 మంది పాల్గోనగా, ప్రపంచ స్థాయిలో గజేంద్ర రౌండ్‌లో 19 మంది విద్యార్థులు సెలక్ట్ అయ్యారు. శనివారం ప్రపంచ స్థాయిలో భగవత పద్యాల పోటీ ఐబాంబ్ నిర్వహించగా ప్రపంచ స్థాయి భగవత పోటీలలో గురివిందపల్లి కీర్తన పాల్గోనటంపై గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, ఉపసర్పంచ్ యక్కటి నాగరాజు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బాలాజీ, గ్రామ పెద్దలు పాఠశాలలో విద్యార్థినిని అభినందించారు. ఈ పద్యాలను పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి, ప్రధానోపాధ్యాయులు కోసూరు సముద్రాలు, ప్రముఖ కవి డాక్టర్ విష్ణు ప్రసాద్‌లు ప్రోత్సాహాన్ని అందించారు. దేశ స్థాయిలో బహుమతి సంపాదించిన సందర్భంగా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ విద్యార్థినికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురివిందపల్లి కీర్తన తల్లి కరుణకుమారి ఈ పాఠశాల విద్యార్థి కమిటి వైస్ ఛైర్మన్ కావడం విశేషం.

## మాల మహానాడు పామర్రు నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టి శివశంకర్ కన్నుమూత



**పామర్రు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామానికి చెందిన మాల మహానాడు పామర్రు నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టి శివశంకర్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత ఆరు రోజులుగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఈరోజు తెల్లవారుజామున ఆయన తుదిశ్వాస విడిచారు. సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ, పామర్రు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడిగా ఆయన కీలక పాత్ర పోషించారు. శివశంకర్ ప్రజాసేవలో ఎప్పుడూ ముందు వరుసలో ఉండేవారు. తాను జర్నలిస్టుగా, ఆపై రాజకీయ నాయకునిగా కూడా ప్రజలకు సేవలందిస్తూ సుదీర్ఘకాలం పాటు పనిచేశారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## విద్యార్థికి మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా లాప్టాప్



**పామర్రు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రవాస భారతీయులు కురుమద్దాలి గ్రామ వాస్తవ్యులైన కొస రాజు వెంకట్ (అమెరికా) సౌజన్యంతో పేద విద్యార్థికి శనివారం లాప్ ట్యాప్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా పేద విద్యార్థి వంగలపాటి వరుణ్ కు లాప్ టాప్ ని గిఫ్ట్ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామర్రు మండల అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్ కుమార్, శివశంకర్ రావు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు



**చల్లపల్లి సెప్టెంబరు 28 మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అపవిత్రతపై అపరాధం మన్నించాలని కోరుతూ స్థానిక పెదకళ్లేపల్లి రోడ్డులోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కూటమి నేత రావులపల్లి పండు గురుస్వామి ఆధ్వర్యంలో వినాయకునికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు జరిగాయి. చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, జనసేన నేత అడపా రాంబాబు తదితరులు పాల్గొని స్వామివారికి అభిషేకాలు చేశారు.

## యస్ఎన్ గొల్లపాలెంలో మన ఇల్లు మన గౌరవం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం యస్ ఎన్. గొల్లపాలెంలో జరిగిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం లో పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మాణ పనులు ప్రారంభించిన గృహాలు 2025 మర్చి 31వ తారీకు లోపు పూర్తిచేస్తేనే గృహనిర్మాణ సంస్థ ద్వారా రావాల్సిన డబ్బులు వస్తాయన్నారు.ప్రస్తుతం ఇల్లు కట్టుకునువారు కొత్త పథకానికి అర్హులుకదాన్నారు. మచిలీపట్నం మండలం లో 4400 పైచిలుకు గృహనిర్మాణ లబ్దిదారులు ఉన్నారని వారందరు కూడా త్వరితగతిన గృహనిర్మాణం చేసుకుని ప్రభుత్వం పెట్టిన గడువు లోపు ఇళ్ల నిర్మాణాన్ని చేసుకుని పథకాన్ని సధ్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు గల్లా తిమోతి, కొల్లూరి సురేష్, బొమ్మసాని నరేష్, కొనకళ్ళ మధు, తదితర కూటమి నాయకులు, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక పర్యవేక్షకురాలు, డి. ఈ.,ఏ. ఈ.,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కుటుంబానికి జడ్పీటీసీ పరామర్శ



**కృత్తివెన్ను సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన లోచర్ల పరమేశ్వరరావు కుటుంబ సభ్యులను జడ్పిటిసి మైల రత్నకుమారి, ఆమె భర్త మైల రమేష్ శనివారం పరమేశ్వరరావు మేనమామ అయిన విలేకరి కడపాల ఈశ్వర్ ను వారి ఇంటి వద్ద పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. మచిలీపట్నం నుంచి మునిపెడ గ్రామం వస్తుండగా మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఈశ్వర్ వివరించారు రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే పరమేశ్వరరావు మరణించినట్లు మేనమామ తెలిపారు.



## కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని అవనిగడ్డ మాజీ ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు పూజలు చేశారు. వైయస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు శనివారం సింహాద్రి రమేష్ బాబు, వైసిపి నేతలతో కలిసి లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. స్వార్ధ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరం అని రాష్ట్ర వ్యాప్తంగా మత కలహాలు సృష్టించాలనుకోవడం బాధాకరం అన్నారు. కూటమి పాలనలో వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, కూటమి నేతల వల్ల స్వామి వారి ఆగ్రహం ప్రజలపై పడకూడదని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, యూత్ నాయకులు చింతలపూడి బాలభాస్కర్(బాలు) పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కోడూరు వైసీపీ నేతలు, కార్యకర్తల ఆధ్వర్యంలో..



**కోడూరు, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, ఆధ్వర్యంలో కోడూరు గ్రామంలోని కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు కూటమినాయకులుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ఈ పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ నాయకుల పూజలు



**పెడన, మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డుకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా శనివారం నాడు నియోజకవర్గం వైసిపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక 11వ వార్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల తో నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పైన తప్పుడు ఆరోపణలు చేసినరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని నాయకులు ఆశించారు. ఈ సందర్భంగా ఉప్పాల మాట్లాడుతూ లడ్డు ప్రసాదం పవిత్రతను అపవిత్రం చేసిన క్రమంలో చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేయాలని భగవంతుని ప్రార్థిస్తూ తన ఆధ్వర్యంలో 4 మండలాల నాయకులు భగవంతుడిని కోరమన్నారు. శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి అచ్చుతరావు, బందారు మల్లికార్జున రావు, మైలారత్నకుమారి, పిన్నింటి మహేష్, బొడ్డు శ్యామలాదేవి, రహేతున్నీసా, రౌతుల ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే ఆడతారు

### కృష్ణాజిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని)





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తిరుమలలో కల్తీ నెయ్యి అయితే వాడారు కానీ ఎక్కడ వాడారో.. ? ఎందుకు వాడారో ? తనకు తెలియదని ఇప్పుడు చంద్రబాబు తాజాగా బొంకుతున్నారని, ఆయన నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే ఆడతారని మాజీ మంత్రి, కృష్ణాజిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, స్వామీవారి ప్రసాదం అపవిత్రం చేశారన్న అసత్య ఆరోపణ పుట్టించిన కారణంగా వచ్చే ఆ శాపం రాష్ట్ర ప్రజలు ఎవరికీ తగలకుండా మాజీ మంత్రి, కృష్ణాజిల్లా వైకాపా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మచిలీపట్నం బచ్చుపేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామీ ఆలయంలో శనివారం ఉదయం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వరస్వామివారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీ కూటమి నేతలు, రాజకీయ లబ్ధి కోసం దేవుణ్ని సైతం ఎంతో దుర్మార్గంగా వాడుకుంటున్నారని, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు అసత్య ప్రచారం పదే పదే చేశారన్నారు. శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యిని అసలు వాడనేలేదని సాక్ష్యాత్తు టీటీడీ ఈవో అత్యంత స్పష్టంగా చెప్పినా, చంద్రబాబు చెవి కెక్కించుకోకుండా.. నీచ రాజకీయం చేస్తూనే ఉన్నాడన్నారు. ఆ ట్యాంకర్లను తిరస్కరించామని జూలై 23న, సెప్టెంబర్ 20న ఈవో రెండు సారు ప్రెస్మీట్ పెట్టి మరీ చెప్పారని, అలాగే వెనక్కి తిప్పి పంపిన ట్యాంకర్ లోని కల్తీ నెయ్యిని అసలు వాడలేదని ప్రభుత్వానికిచ్చిన నివేదికలోనూ చాలా స్పష్టంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఎండోమెంట్ ఆఫీసర్ వివరించారన్నారని ఈ సందర్భంగా పేర్ని నాని గుర్తు చేశారు.నా మతం మానవత్వం.అని డిక్లరేషన్లో రాసుకోండి అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారని, ఆయన కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసన్నారు. తన మతం మానవత్వం అని చెప్పిన నిజాయితీగా చెప్పిన నాయకుడు భారతదేశంలోనే ఇంతవరకు పుట్టలేదన్నారు. నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతా.బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా..హిందుమత ఆచారాలను పాటిస్తానని. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తానని ధైర్యంగా చెప్పిన జగన్మోహనరెడ్డిని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఎంతగానో అభిమానిస్తున్నారన్నారు. తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు,త్వరలోనే ఆ గోవిందుడు అసత్య ఆరోపణ చేసినవారికి తగిన శిక్ష విధించడం ఖాయమన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదంపై తప్పుడు ప్రచారం రాజకీయం చేసి శ్రీవారి ఆలయంతో పాటు, రాష్ట్ర ప్రతిష్టను కూడా దిగజార్చారని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్ని నాని ఆక్షేపించారు.ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో పాటు, జగన్ని రాజకీయంగా ఇబ్బంది పెట్టాలన్న దుర్బుద్ధితో చివరకు శ్రీవారి ప్రసాదాన్ని కూడా రాజకీయల్లోకి లాగిన దుర్మార్గుడు చంద్రబాబు అని ఆయన మండిపడ్డారు. ఇది చాలా పెద్ద కుట్ర కాబట్టి, అత్యున్నతస్థాయి విచారణ కోరుతూ, జగన్ ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాస్తే, బండారం ఎక్కడ బైట పడుతుందోనని కంగారుపడి హడావిడిగా తనకు అనుకూలమైన అధికారులతో అనుకూలంగా విచారణ జరిగేలా చంద్రబాబు సిట్ ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి,, జిల్లా అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మెన్ బొర్రా విఠల్, మచిలీపట్నం రూరల్ నాయకులు, సర్పంచ్ లు, గ్రామ ఇంచార్జ్ లు పలువురు మచిలీపట్నం నగరపాలక సంస్థకు చెందిన కార్పోరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, వైసీపీ నాయకులు, పార్టీ అభినానులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరం



### అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**కోడూరు, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శ్రీవారి లడ్డూ విశిష్టతకు, తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారని, చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతో పాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడని ప్రార్థించామన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు శనివారం మోపిదేవి లో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసెంబ్లీ పరిధిలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పూజల అనంతరం దేవాలయం బయట అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వ్యవస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. చివరకు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రపంచమంతా వెంకటేశ్వరస్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, ఎంతో విశిష్టత ఉన్న తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు.లడ్డూను స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు వాడుకున్నారని ప్రజలకు తెలిసిపోయిందని,అందుకే తిరుమల పర్యటనకు జగన్ వెళ్తుంటే అడ్డంకులు సృష్టించారని తెలిపారు. ఇతర రాష్ట్రాలను నుంచి తీసుకొచ్చి మత కలహాలు సృష్టించాలనుకున్నారని ఆరోపించారు. ఇది ఎంతో బాధాకరం, అత్యంత హేయనీయమన్నారు. ఇందులో జనసేన, బీజేపీ భాగస్వాములు కావడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు ఘోర అపచారం చేసిన నేపథ్యంలో స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకుండా ఉండాలనే ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. పాపాత్ములను శిక్షించాలని వేడుకున్నామన్నారు. డిక్లరేషన్ పేరుతో కుట్రలు చేశారని మండి పడ్డారు. వైఎస్ జగన్ సీఎం కాకముందు, సీఎం అయ్యాక కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని గుర్తు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఉండబట్టే తండ్రీకొడుకులైన వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్మోహన్రెడ్డి లకు బ్రహ్మోత్సవాల వేళ పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం కలిగిందని అన్నారు. రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని, సూ పర్ సిక్స్ హామీలను అమలు చేయలేకపోయారని విమర్శించారు.పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తిరుమల శ్రీవారిని చంద్రబాబు వాడుకు న్నారన్నారు.. అంతేకాకుండా ఐజి స్థాయి పోలీసు అధికారితో విచారిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉన్నదన్నారు. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానములో గత ఐదు సంవత్సరాల నుంచి అవినీతి జరిగిం దంటూ, స్థానిక ఎమ్మెల్యే సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ చేయాలని కోరుతుండగా, దేశంలోనే ప్రతిష్ట కలిగిన తిరుమల దేవస్థానంలో జరిగిన సంఘటనలపై మాత్రం ఐజి స్థాయి అధికారిని నియమించడాన్ని రమేష్ బాబు తప్పు పట్టారు. తిరుపతి దేవస్థానంలో జరిగిన, జరుగుతున్న విషయాలపై సుప్రీంకోర్టు జడ్జితో గాని సిబిఐకి గాని అప్పగించాలని డిమాండ్ చేశారు.ఎన్నికలలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారాలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి నాయకులకు జ్ఞానం ప్రసాదించాలని స్వామిని కోరాం







### దేశ ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు

### మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

**పామర్రు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు గోవింద నామస్మరణలతో ర్యాలీగా ఆలయానికి చేరుకొని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని స్వామివారి ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. కూటమి నాయకులకు జ్ఞానం ప్రసాదించి, ప్రజలకు మేలు చేసేందుకు దేవుడి కరుణ ఆశిస్తూ, ఈ పూజలు చేస్తున్నాం, అని తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రజల శ్రేయస్సు కోసం మాత్రమే పనిచేస్తోందని, దేవుని ఆశీస్సులతో రాష్ట్రానికి శాంతి, సౌభాగ్యం చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామన్నారు. అసత్య వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విధానంగా మారిందని, ఆయన ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేసి, అధికారాన్ని స్వార్థపూరితంగా వినియోగిస్తున్నారని విమర్శించారు.. రాచరిక శైలిలో ప్రభుత్వం నడిపిస్తూ, ప్రభుత్వ ఉద్యోగులను తమ వ్యక్తిగత పనులకు ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఆయనకు దేవుడంటే కూడా గౌరవం లేదని కైలే విమర్శించారు. అలాగే, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాద వివాదాన్ని ప్రస్తావిస్తూ, లడ్డూ ప్రసాదం కల్తీ అయిందన్నది ఒక రాజకీయం మాత్రమేనని పేర్కొన్నారు. చంద్రబాబు స్వామివారిని కూడా రాజకీయాల్లోకి లాగి, పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేశారని విమర్శించారు. ఈ పవిత్ర ప్రసాదాన్ని కూడా కుల, మత, రాజకీయాల్లోకి తీసుకెళ్లి, ప్రజలను స్వామివారి ప్రసాదం తీసుకోవడంలో నిర్బంధం చేశారని విమర్శలు గుప్పించారు. ఈ పూజా కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు చెందిన జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, పలు గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ, “ఇలాంటి పూజలు ప్రజలకు ఆధ్యాత్మికతను పంచే అవకాశం కలిగిస్తాయన్నారు. తాము వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో దేవుని ఆశీస్సులతో, ప్రజల క్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. పూజ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన తర్వాత, స్వామివారి ప్రసాదాన్ని అందరికీ పంపిణీ చేశారు.

## భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు



**నందిగామ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక రైతు పేటలో గల చంద్ర రాజేశ్వరరావు భవన్లో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మన్నె హనుమంత రావు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వతంత్ర సమరయోధుడు అని ఉద్యమకారుడని ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాయితాలు జల్లి ప్రజలను చైతన్యపరిచారని విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారత స్వతంత్ర ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల భగత్ సింగ్ అందుకే ఆయన్ని షాహిద్ భగత్ సింగ్ అన్నారు. లాలా లజపతి రాయిని బ్రిటిష్ వారు చంపినందుకు బ్రిటిష్ వారిపై పగ తీర్చుకొని బ్రిటిష్ సైన్యాధికారిణి చంపడం జరిగిందని. 23 ఏళ్లకే అతి చిన్న వయసులో ఉరి తీయబడ్డారన్నారు. షాహిద్ భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించకుండా, ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధి కోసం యువకులు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల ఐక్యతను కోరిన జాషువ





### తన కవితల ద్వారా గుర్రం జాషువా మూఢాచారాలను ప్రశ్నించారు

### దళితుల జీవన విధానాన్ని అద్దం పట్టేలా కావ్యాలు రాశారు

### తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుంటాయి : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** కాలంతో పోటీ పడి జీవించే మహాకవి గుర్రం జాషువ అని, ప్రతినిత్యం ప్రజల నాలుకల మీద ప్రతిధ్వనించే జాషువ పద్యాలు ఎప్పుడు చదివినా తాజాగా ఉంటాయని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన జాషువా ఫౌండేషన్ నందిగామ వారి ఆధ్వర్యంలో జాషువా 129వ జయంత్యోత్సవ వేడకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, జాషువా అంటే 'గబ్బిలం' గుర్తొస్తోందని, ఆయన కవిత్వంలో మానవత్వం, సామాజికత, నైతికత, దార్శనికత కనిపిస్తాయన్నారు. సమాజం కోసమే బతికి, అసమానతల అంతానికి పంతం పట్టన కవి జాషువా అన్నారు. దేశాభిమానం, జాతీయాభిమానం ఉన్న తెలుగు కవి అని, ఆయన సాహిత్యాన్ని సామాన్య జనంలోకి తీసుకెళ్ళాలన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి అసమాన్యమైన రచనలు చేసి తెలుగు సాహిత్యానికందించిన కీర్తి పతాక జాషువా అని స్పష్టం చేసారు. మానవ మనుగడకు అడ్డు వచ్చే విద్రోహాలను, జీవించే హక్కును కాలరాచే కుట్రలను వ్యతిరేకించి వాటిని ఎదుర్కొనే శక్తి యుక్తులను తన కవిత్వం ద్వారా జాషువ ప్రచారం చేశాడన్నారు. ఆయన కవిత్వం ఓ ఉప్పెన కూడా..! ఆయన తన కలం అనే ఆయుధంతో వర్ణ వ్యవస్థను, మతాంధకారాన్ని, సాంఘిక దురాచారాలను ఎత్తి చూపారన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను చవిచూసిన వివక్ష, తనపై వచ్చిన విమర్శలను ధీటుగా ఆయన సమాధానమిచ్చారన్నారు. ఆయన కవిత్వంపైన ఆనాటి ఉద్యమాల ప్రభావం కనిపించిందని గుర్తు చేసారు. తంగిరాల ప్రభాకర రావు ఎప్పుడూ ఎక్కువగా పుస్తకాలు చదివేవారని, సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువన్నారు. జాషువా ఫౌండేషన్ – స్నేహ క్లబ్, ఆనంద్ ఎలక్ట్రికల్స్ అండ్ ఈవెంట్స్, సోల్స్ సొసైటీ – జెఏసీ ఫర్ పీపుల్స్ రైట్స్ వారి ఆధ్వర్యంలో కోట శామ్యూల్ రవీంధ్రనాథ్, మందా స్వామిదాసు నిర్వహకులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, స్థానిక కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



### సనాతన ధర్మాన్ని కాపాడుదాం : దాసరి సత్యం

**పెడన, మేజర్ న్యూస్ :** సనాతన ధర్మం కాపాడదాం అని జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డూలో జంతు అవశేషాలు కలపటం వల్ల ప్రాయశ్చిత్త, దేవాలయాల శుభ్రత కార్యక్రమంలో భాగంగా మండల పరిధి నేలకొండపల్లి గ్రామంలో అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామని నియోజకవర్గ జనసేన నాయకులు దాసరి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఒక ప్రకటనలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన దేవాలయమైన తిరుమల తిరుపతి మహా లడ్డు ప్రసాదంలో కల్తీపై దేశమంతా రగిలి పోతుందని అన్నారు. చేసి దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మండల అధ్యక్షులు ఊచ వెంకయ్య, ముదినేని రామకృష్ణ, ఆకుమర్రు కిరణ్, నేలకొండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ నూతన డిఈఈ కి సూచించారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మండలి బుద్ధప్రసాద్ సబ్ డివిజన్ పంచాయితీ రాజ్ శాఖ నూతన డిఈఈ గా నియమితులైన పగడాల సురేష్ బాబు అవనిగడ్డలో మండలి బుద్ధప్రసాద్‌ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుసాలువా పూల బోకెలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి, కోడూరు ఎఈఈలు బొప్పన శ్రీనివాస్, వేములపల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సుభానికి జనసేన నేతలు ఆర్థికసాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రెండు కిడ్నీలు పని చేయక డయాలసిస్ చేయించుకుంటున్న అబ్దుల్ సుభానికి జనసేన నేతలు సాయమందించారు. జనసేన నేత అడపా రాంబాబు రూ.5 వేలు, ఇతర నేతల ద్వారా సమకూర్చిన మొత్తం కలిపి రూ.18,500లను శనివారం సుభానికి అందచేశారు. తోట కనకదుర్గ, బొందలపాటి వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దలు ఆకుల స్వభూప్రసాద్, జివి.తాతారావు, నేతలు రావులపల్లి పండు, యన్నం చంద్రయ్య, గంగిశెట్టి రాజేంద్ర, ఎం.రంజిత్ కుమార్, సోమిశెట్టి రాఘవేంద్రరావు, కలపాల ప్రసాద్, పినిశెట్టి నిరంజన్, గోళ్ల ప్రసాద్, నెరుసు సురేష్, కృష్ణ, ప్రసాద్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతికూల పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి




**చల్లపల్లి, సెప్టెంబరు 28, మేజర్ న్యూస్ :** చల్లపల్లి పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక విజయా అకాడమీలో శనివారం సాయంత్రం విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఫోక్సో చట్టం గురించి, గుడ్ టచ్..బ్యాడ్ టచ్ల గురించి చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పివిఎస్. సుబ్రహ్మణ్యంలు విద్యార్ధినిలకు అవగాహన కల్పించారు. చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనీ, సమాజంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేశారు. ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**చల్లపల్లి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పాఠశాల విద్య సమగ్ర శిక్ష, ఎల్ వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, డిస్ట్రిక్ట్ బ్లైండ్ నెస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో చల్లపల్లి జడ్పీ హైస్కూల్ ఆవరణలో దృష్టిలోపం ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి పాఠశాలలకు చెందిన విద్యార్థులకు తాడిగడప ఎలివి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వైద్యబృందం పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు, కొందరికి శస్త్రచికిత్సలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాసహిత విద్యా సమన్వయకర్త ఎస్.రాంబాబు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుభాన్, ఏపీవో ఏడుకొండలు, చల్లపల్లి ఎమ్మీవో – 2 పి. వెంకటేశ్వరరావు, వైద్యబృందం స్మృతిచంద్ర, సినీజాన్, ప్రకాష్, చందు, జాషువా, శ్యామ్, శ్రీలక్ష్మి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## సీనియర్ టాక్సీ డ్రైవర్ మృతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సీనియర్ టాక్సీ డ్రైవర్ ఘంటా పున్నయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి రాజా పరామర్శించారు. శనివారం 2 వ వార్డులోని ఘంటా పున్నయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పున్నయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టాక్సీ యూనియన్ నాయకులు కటికల అప్పారావు, మాజీ వార్డు సభ్యులు మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ల పంపిణీ సజావుగా జరగాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అక్టోబరు ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వైద్య ఆరోగ్య, వ్యవసాయ శాఖ అధికారులతో పింఛన్ల పంపిణీ, ఈ పంట నమోదు, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ మొదటి తేదీన పింఛన్లను సజావుగా పంపిణీ చేసేందుకు ముందు రోజు వారి పరిధిలోని సచివాలయంలో తప్పనిసరిగా ఉండాలన్నారు. వారి పరిధిలోని లబ్ధిదారుల జాబితా ప్రకారం రూట్ మ్యాప్ ను రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా పంపిణీ చేపట్టాలన్నారు. ఎలాంటి గందరగోళానికి గురికకుండా ఉండేందుకు పంపిణీకి ముందు రోజే బ్యాంకుల నుంచి నగదును విత్ డ్రా చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బయట ప్రాంతాలలో ఉంటున్న లబ్దిదారులకు ముందుగానే ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి పంపిణీ రోజున ఆ గ్రామంలో అందుబాటులో ఉండే విధంగా వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఉదయం నాలుగు గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టి ఉదయం 10 గంటల్లోపు పూర్తి చేయాలని, సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో కంట్రోల్ రూమ్ లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

జిల్లాలో ఈ-పంట నమోదు ఇప్పటి వరకు 65 శాతం మాత్రమే పూర్తయిందని, రాబోయే రెండు రోజుల్లో వంద శాతం పూర్తి చేయాలని, అందుకు గ్రామ వ్యవసాయ సహాయకులు పూర్తి దృష్టి సారించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సఫాయి మిత్ర, పారిశుద్ధ్య కార్మికుల కు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో రక్త పరీక్షలు నిర్వహించాలని, అనంతరం వైద్యుల చేత వారికి శారీరక పరీక్షలు (ఫిజికల్ ఎగ్జామినేషన్) నిర్వహించాలని, అందుకు ఎంపీడీవోలు వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ మొత్తం అక్టోబర్ రెండవ తేదీ లోపు పూర్తి కావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పంచాయతీ అధికారిణి జె అరుణ తదితరులు కలెక్టర్తో పాటు పాల్గొన్నారు.

# అమ్రిత సాయిలో ఫ్రెషర్స్ డే సంబరాలు






**కంచికచర్ల సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శనివారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామ మోహన్ రావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమాలను రామ మోహన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్స్, జూనియర్స్ స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. జూనియర్స్ ప్రారంభం నుండి మంచి ప్రణాళికతో నాలుగు సంవత్సరాల కోర్సు విజయవంతంగా సాధించటానికి సంసిద్ధమై ఉండాలని సూచించారు. విద్యార్థులు టెక్నికల్ గా అభివృద్ధి చెంది ఆధునిక సాంకేతికతను పెంపొందించుకోవడానికి అమ్రిత సాయి సరైన వేదిక అని స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల లో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ క్లబ్స్ ద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, తద్వారా వారిలో లీడర్ షిప్, మేనేజింగ్ స్కిల్స్ తో పాటు ఆత్మ విశ్వాసం వంటి అంశాలు పెంపొందించు కోవచ్చునని వెల్లడించారు. కళాశాల లో ఉన్న అడ్వాన్స్ లాబ్స్ ద్వారా విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్నామని, అంతే కాకుండా స్పెషల్ ప్రోగ్రామ్స్ ద్వారా టెక్నికల్ స్కిల్స్,, కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తదుపరి సీనియర్స్, జూనియర్స్ సాంప్రదాయ నృత్యాలను, నాటికలను, పలు చలన చిత్రాల పాటలను ఆలపించి ప్రదర్శించారు. ముఖ్యంగా రీమిక్స్ పాటలకు విద్యార్థులు ఉత్సాహం గా కేరింతలతో డాన్సులు వేశారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీని సవరించాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అక్టోబరు ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్న నూతన మద్యం పాలసీని సవరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి డిమాండ్ చేశారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రత్నకుమారి మాట్లాడుతూ మద్యం షాపుల సంఖ్య, సమయం కుదించాలని కోరారు. మద్యపానం వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. అన్ని అనర్థాలకు కారణమైన మద్యాన్ని నిషేధించకపోగా మరింత ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా మద్యం దుకాణాలు పెంచడం, 99 రూపాయలకే క్వార్టర్ సీసా అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించటం దారుణమని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మూల కారణమైన మద్యాన్ని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకోవడం ఎంతవరకు సబ బని ప్రశ్నించారు. రాష్ట్రంలో 2,600 మద్యం షాపులు పెంచడం, ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వడం, లైసెన్సు ఫీజుల ద్వారా ప్రభుత్వానికి రెండు వేల కోట్ల ఆదాయం రావడం వంటివి చూస్తుంటే రాష్ట్రానికి మద్యమే ప్రధాన ఆదాయవనరుగా భావిస్తూ పేదల జీవితాల్లో మరింత చీకటి నింపుతున్నారని మండిపడ్డారు. నాణ్యమైన మద్యం ప్రజల ప్రాణాలు తీయదా? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడపాలని సూచించారు. డీఅడిక్షన్ కేంద్రాలు పెంచాలన్నారు. ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం షాపులకు అనుమతివ్వాలని కోరారు. కొత్త మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతి రోజున మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పెద్దఎత్తున నిరసనలు చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో నిత్యవసర సరుకులు ఆకాశాన్ని నింపుతున్న వేళ వాటి ధరలు నియంత్రించకపోగా మద్యం ధరలను తగ్గించటం దేనికి సంకేతమో వివరించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. మద్యం విధానంపై ఎందుకు శ్వేతపత్రం విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకులు పెద్ద నిర్మల, శైలజ బాల, విజయ, సలోమి, గుత్తికొండ జ్యోతి, కంచర్ల ప్రభు కుమారి, వేములపల్లి నాగేంద్రమ్మ, రాధిక, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రాము, సిపిఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయం







**పామర్రు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు నిధులు కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం మండలంలోని నిమ్మకూరులో గల ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో నూతన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాభివృద్ధి విషయంలో పూర్తి గా అభివృద్ధి చేసే చర్యలను చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించి ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సమన్వయంతో ముందుకు సాగుతోందని, పాఠశాలల భౌతిక అభివృద్ధికి అవసరమైన వనరులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. రానున్న కాలంలో ఈ కళాశాల ప్రాంగణంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ప్రాంగణంలో శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్లను పునర్మించాల్సి ఉందని, అలాగే తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందన్నార ఈ సమస్యలను ఇప్పటికే తమ దృష్టికి పలువురు తీసుకొచ్చారని, వాటి అభివృద్ధిపై తప్పనిసరిగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకులు కొందరు ఒప్పంద ప్రాతిపదికపై ఉన్నారని వారిని రెగ్యులర్ చేయాలని తన దృష్టికి తీసుకురాగా తాను ప్రభుత్వం దృష్టిలో ఉంచానని తెలిపారు. రానున్న కాలంలో గురుకులాలన్నింటికీ పూర్వ వైభవం వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కసరత్తు ప్రారంభించారని, రానున్న విద్యా సంవత్సరానికి కొంతమేరకు అభివృద్ధి సాధించగలమనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ముందుగా 1995 సం.నికి చెందిన పూర్వ విద్యార్థులు రెండు లక్షల రూపాయల వ్యయంతో గ్రంథాలయానికి అందించిన పుస్తకాల విభాగాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రారంభించారు. అలాగే శిథిలావస్థకు చేరిన మెస్ భవనానికి పూర్వ విద్యార్థి లింగం రాజేష్ అందించిన లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో మరమ్మతులు పూర్తి చేయగా ఆ భవనాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే కుమార్ రాజా కళాశాల ప్రాంగణంలో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడమట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నందమూరి జయకృష్ణ ప్రసాద్, కళాశాల ప్రధానాచార్యులు దామచర్ల మధుసూదనన రావు, పూర్వ విద్యార్థులు పంచుమర్తి ప్రసాద్ రావు, కాటూరి బాబు, బజార్, గాలం ప్రభాకర్ రావు, లింగమనేని రాజేష్, శ్రీహర్షలతోపాటు జనసేన పార్టీ పామర్రు నియోజవర్గం ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరుపల్లి గణేష్ కుమార్ పాల్గొన్నారు.

# రక్తహీనతను ముందుగా గుర్తించడం ముఖ్యం

**గుంటూరు, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** రక్తహీనతను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమని ప్రోక్టర్, గాంబల్ హెల్త్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ థాట్టే తెలిపారు. రక్తహీనతపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ఐరన్ డెఫిషియన్సీ అనీమియా (ఐడీఏ) ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి పీ&జీ హెల్త్ ఇండియా, భారతదేశంలోని ప్రముఖ హెల్త్‌కేర్ అసోసియేషన్లలో ఒకటైన ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ ఫెడరేషన్‌తో కలిసి '12 కా నారా' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించామన్నారు. తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం.. దేశంలో 57 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతు న్నారన్నారు. అనేక కేసులు అవి తీవ్రమయ్యే వరకు గుర్తించబడవన్నారు. '12 కా నారా' అనేది అవగాహన, చర్య మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడిందని తెలిపారు. 12 సరైన హెచ్బీ స్థాయిని నిర్వహించడం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నారు. ప్రత్యేకంగా మహిళల్లో రక్తహీనతను ముందుగా గుర్తించడం విద్యను లక్ష్యంగా చేసుకుందన్నారు. రక్తహీనత మన జనాభాలో అధిక భాగాన్ని ప్రభావితం చేస్తున్నందున.. ముందుగా గుర్తిం చడం, సకాలంలో జోక్యాన్ని ప్రోత్సహించడానికి సమిష్టి కృషి అవసరమన్నారు. మన దేశంలోని లోతట్టు ప్రాంతాలకు రోగనిర్ధారణ, చికిత్స, నిర్వహణను తీసుకెళ్లిన 'నా నా అనీమియా బస్ యాత్ర' వంటి కార్యక్రమాల ద్వారా పీ&జీ హెల్త్ లివోజెన్ ఈ ప్రయత్నాలలో ముందంజలో ఉందన్నారు. '12 కా నారా' ఈ నిబద్ధతకు పట్టణ కమ్యూనిటీలలో మహిళల ఆరోగ్యానికి సాధికారత కల్పించడం అన్నారు. 50 శాతం రక్తహీనత కలిగిన స్త్రీలు తేలికపాటి రక్తహీనతతో బాధపడుతున్నప్పటికీ, ఎక్కువ కాలం చికిత్స చేయకుండా వదిలేస్తే తీవ్రంగా ప్రభావితం అవుతారన్నారు. ఎఫ్ ఓ జీ ఎస్ ఐ ప్రెసిడెంట్ డాక్టర్ జయదీప్ ట్యాంక్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత సాధారణ పోషకాహార లోపాలలో ఐరన్ లోపం అనీమియా ఒకటన్నారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, అది శారీరక పెరుగుదల, అభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందన్నారు. '12 కా నారా' కోసం పీ&జీ హెల్త్‌తో మరోసారి భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. దీనిలో అనేక రాష్ట్రాల్లోని 21ఎఫ్ఓజీఎస్ఐ చాప్టర్‌ల వైద్యులు సరైన హిమోగ్లోబిన్ స్థాయిలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి, తగిన చర్యలు తీసుకోవడానికి పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. ఇది సమస్యను ముందుగా గుర్తించడానికి సకాలంలో వైద్యన్ని ఎనేబుల్ చేయడానికి సహాయపడుతుందని తెలిపారు.

# ఘనంగా సన్ స్టార్ రైతు బజార్ కార్యక్రమ నిర్వహణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పుడమి తల్లిని ముద్దాడి, దుక్కి దున్ని, నీరు పోసి, నారు పోసి, ప్రాణాలను ఫణంగా పెట్టి పండించే పంటతో దేశానికే ప్రాణం పోస్తున్న రైతన్నా.. నీకు వందనం..! అభివందనం, అంటూ సన్ స్టార్ పాఠశాలలో వినూత్నంగా 'లెర్నింగ్ బై డూయింగ్ ' అనే పద్ధతిలో భాగంగా సన్ స్టార్ రైతుబజార్ అనే కార్యక్రమాన్ని శనివారం కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అకడమిక్ మెంటర్ శ్రీరామ్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని నగర ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు పల్లె ప్రాంతాప్రజల జీవన విధానాలు, స్థితిగతులు, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, తెలుసుకోవాలని, కనీసం రెండు నెలలకు ఒకసారి అయినా విద్యార్థులు పల్లె ప్రాంతాల్ని సందర్శించి పల్లె ప్రజల జీవన స్థితిగతులు తెలుసుకుంటూ, ప్రత్యక్షంగా పరిశీలించి విద్యార్థుల జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు.కేవలం పాఠ్య బోధనే కాకుండా, రైతుల జీవన స్థితిగతులు, కూరగాయలు అమ్మే విధానం తెలియజేయడం ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవాలని ఆసక్తిని విద్యార్థులలో పెంపొందిస్తూ వారిలో నూతన ఉత్తేజాన్ని తీసుకురావడం జరుగుతోందన్నారు. విద్యార్థులు తాము చూసిన సంఘటనైన, ఇతివృత్తమైన, ప్రయోగమైన, క్షేత్ర పర్యటన అయినా, సమగ్రంగా అవగాహన చేసుకోవాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమైనదని అన్నారు. అంతా కలసి మెలసి క్షేత్ర పర్యటనలు నిర్వహిస్తే కుల,మత, వర్గ రహితంగా మనమంతా ఒక్కటే అనే భావన విద్యార్థులకు కలుగుతుందన్నారు. నేర్చుకోవాలనే తపన ఆసక్తి, ఉత్సాహం, కలిగేలా ప్రోత్సహిస్తూ విద్యార్థులను సాన పట్టిన వజ్రంలా తయారు చేయవలసిన గురతర బాధ్యత ఉపాధ్యాయులపై, తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి శివ, డైరెక్టర్ అయ్యప్ప స్వామి విచ్చేసి బాల బాలికలతో ముచ్చటించి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం తెలియజేయడం జరిగింది. కూరగాయలు ఎలా పండించాలి? అనే విషయాన్ని సమగ్రంగా వివరించడం జరిగింది. డబ్బు విలువ, ఎలా ఉపయోగించాలి? వంటివి కృత్యాధార బోధన ద్వారాప్రయోగాత్మకంగా చేసి చూపించారు. విద్యతోబాటు ఆట పాట మాట,ద్వారా విద్యార్థుల జీవన నైపుణ్యాలు పెంపొందుతాయని, తద్వార వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. కూరగాయల విక్రయం ద్వారా వచ్చిన మొత్తాన్ని పేద ప్రజలకు ఉపయోగించడం జరుగుతుందని తెలియజేశారు. దీనివల్ల విద్యార్థులకు పేద ప్రజలను ఎలా ఆదుకోవాలి? అనే విషయం కూడా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మెంటర్ శ్రీరామ్, శివ, డైరెక్టర్ అయ్యప్ప స్వామి, స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం. ఎల్. ఆదిత్య, సన్ స్టార్ స్కూలు ప్రిన్సిపల్స్,స్టార్ కాలేజ్, సన్ స్టార్ స్కూల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు సన్ స్టార్ రైతుబజార్ ని సందర్శించి కూరగాయలను పరిశీలించి కొనుగోలు చేయడం జరిగింది.



## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సర్వీసు ప్రాతిపదికన అర్హతను బట్టి నలుగురుని హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లు గా, ఏడుగురు కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతులు కల్పించి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో వీరందరూ శనివారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా నూతన బాధ్యతలు స్వీకరించారు. **పోలీస్ కమీషనర్ ని కలిసిన నూతన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు :** సి.హెచ్. ఎస్.ఎస్.రావు, కె.ఇమ్మాన్యుల్, ఆర్.ప్రసాద రావు, ఈ బాలాజీ, నూతన హెడ్ కానిస్టేబుల్ లు : వల్లభనేని విజయ కుమార్, మాతంగి రాజేష్, వి.సంపత్ కుమార్, జి.శ్రీనివాసరావు, వి.కరుణాకర్, ఎన్.నరసింహ, పి.అశోక్ కుమార్. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పదోన్నతులు పొందిన సిబ్బందికి అబినందనలు తెలియజేశారు.

## పేదల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పేదల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తుందని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డలోని మండలి బుద్ధప్రసాద్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నియోజకవర్గానికి మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ తొలి ఆర్థిక సహాయ చెక్ పంపిణీ కార్యక్రమాన్ని మండలి బుద్ధప్రసాద్ నిర్వహించారు. ఘంటశాల మండలం, తాడేపల్లికి చెందిన గార్లపాటి రాజ్యలక్ష్మీ వైద్య ఖర్చుల నిమిత్తం మండలి బుద్ధప్రసాద్ చొరవతో 45 వేల రూపాయలు సిఎంఆర్ఎఫ్ సహాయం మంజూరు కాగా, ఈ చెక్‌ను రాజ్యలక్ష్మీ కుమారుడు గార్లపాటి వీర వెంకట సత్యనారాయణ గుప్తాకు బుద్ధప్రసాద్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టాక్సీ యూనియన్ నాయకులు కటికల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పెయింటింగ్స్ ద్వారా స్వచ్ఛత హి సేవ





(విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్)
వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవలో భాగంగా శనివారం ఉదయం స్లం ట్రాన్స్ఫర్మేషన్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 11వ డివిజన్ పటమట రిలీస్ కాలనీలో గోడల పైన వాల్ పెయింటింగ్స్ వేస్తూ ఆ గోడను ప్రజల భాగ స్వామ్యంతో విజయవాడ నగరపాలక సంస్థ అందంగా మార్చారు. స్లం ట్రాన్స్ఫర్మేషన్ లో భాగంగా విజయ వాడలో ఉన్న మురికివాడలలో గోడల పైన అందమైన పెయింటింగ్ వేస్తూ అక్కడ ఉన్న ప్రజలకు స్వచ్ఛత హి సేవ పై అవగాహన కల్పిస్తూ విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛత పై విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతుంది.

## ఔట్ ఫాల్ డ్రైన్‌లలో ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం 46వ డివిజన్లో గల మిల్ ప్రాజెక్ట్ వద్ద ఉన్న అవుట్ఫాల్ డ్రైవ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవాలని అందుకు నిరంతరం తగు చర్యలు తీసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగర పరిధిలో ఉన్న అన్ని అవుట్ఫాల్ డ్రైనలలో నీటి ప్రవాహంలో ఎక్కడ ఆటంకం లేకుండా చూసుకోవాలని ప్రతి సర్కిల్ పరిధిలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాటిని నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య విభాగం ఇంజనీరింగ్ విభాగం ఇద్దరి సమన్వయంతో నిత్యం మేజర్, మైనర్, మీడియం, డ్రైన్లలను పరిశుభ్రపరుస్తుండాలని, మ్యాప్ ల సహాయంతో మైనర్ డ్రైన్ ల క్లీనింగ్ పర్యవేక్షిస్తుండాలని, దానికనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ ధ్యానచంద్రతోపాటు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, సూపరిండెంట్ ఇంజనీర్ రామ్మోహన్, జోనల్ కమిషనర్ వన్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 3వ తేది నుండి 12వ తేది వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అక్టోబర్ 3 వ తేది గురువారం నుండి 12 వ తేది శనివారం వరకు గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్న వరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు చెప్పారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 3 వ తేది గురువారం మొదటి రోజు ఉదయం 8 గంటలకు అమ్మవారి దగ్గర కలశ ప్రతిష్ఠ అనంతరం బాల త్రిపుర సుందరీ దేవిగా అలంకారం, 2 వ రోజు శుక్రవారం గాయత్రిదేవి అలంకారం, 3 వ తేది శనివారం కాశీ అన్నపూర్ణాదేవిగా, 4 వ రోజు ఆదివారం గజలక్ష్మీదేవిగా, 5 వ రోజు సోమవారం గంగాదేవిగా, 6 వ రోజు మంగళవారం ధనలక్ష్మీ దేవిగా, 7 వ రోజు బుదవారం సరస్వతి దేవిగా, 8 వ రోజు గురువారం దుర్గాదేవిగా, 9 వ రోజు శుక్రవారం మహిషాశుర మర్ధని గా, 10 వ రోజు శనివారం రాజరాజేశ్వరి దేవి అలంకారం మధ్యాహ్నం 2 గంటల నుండి లంకమ్మ అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారన్నారు. అదే రోజు సాయంత్రం సెమీ పూజ, జమ్మి కొట్టుట, పూజా కార్యక్రమాలు జరుగుతాయని, ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలన్నారు. ఈ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10 రోజుల పాటు ఉభయ దాతలచే ఉదయం 8 గంటలకు, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి లలిత సహస్ర నామ కుంకుమ అర్చన, ప్రతి రోజు ఉదయం 10 గంటలకు, రాత్రి 7 గంటలకు పూజ అనంతరం హారతలు, నీరాజన మంత్ర పుష్పాలు భక్తులకు ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు.

రాంకో సిమెంట్స్ వారి సౌజన్యంతో..

## వరద బాధితులకు దుప్పట్లు అందజేత



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్:** మండలంలోని బూదవాడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద ముంపుకు గురైన బాధితులకు రామ్ కో సిమెంట్స్ వారి సౌజన్యంతో సుమారు 600 మందికి దుప్పట్లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ పాలేరు ఒడ్డున ఉన్న బూదవాడ నుండి రెధ్యా నాయక్ తండాకు వెళ్ళుటకు అదేవిధంగా రెధ్యా నాయక్ నుండి బూదవాడకు వెళ్ళు రోడ్డు పూర్తిగా డామేజ్ అయిపోయి రాకపో కులు లేక రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి తరుణంలో రాంకో సిమెంట్స్ స్పందించి వారి చొరవతో మిషన్లు ఏర్పాటు చేసి సుమారుగా 10 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఈ యొక్క రోడ్డును ఏర్పాటు చేశారు. అదేవిధంగా వరద ముంపుకు గురైన వారికి సుమారు 600 మందికి బ్లాంకెట్స్ అందజేసినారు. వారికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. అదేవిధంగా రోడ్డు పనులు జరిపిం చుటకు రాంకో సిమెంట్స్ వారు స్థానికులను ట్రాక్టర్లు కావాలని అడగగానే చొరవ చూపి గ్రామ నాయకులు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ఈ యొక్క రోడ్డు పనులకు వారి వంతు సహాయంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ల ఓనర్స్ ను నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, రాంకో సిమెంట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ జి.సృజన

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** గొల్లపూడి మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదామును శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈవీయంలను భద్రపరిచిన జిల్లా ఎలక్షన్ గోడౌన్‌కు వేసిన సీల్డ్ లను, ఈవీఎంల రక్షణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదాముసు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించవలసి ఉంటుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎం. దుర్గాప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

## దేవాలయాలలో మొండితోక జగన్ ప్రత్యేక పూజలు



**నందిగామ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు తిరుమల లడ్డు ప్రసాదం వివాదం సమిసిపోవాలని, దానికి కారకులైన వారికి తగిన శాస్తి జరగాలని, తిరుమల ఆలయ పవిత్రతను, శ్రీవారి ప్రసాద విశిష్టతను కాపాడాలని నందిగామ నియోజకవర్గంలోని నాలుగు మండల కేంద్రంలో ఉన్న దేవాలయాలలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పార్టీ నాయకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999

# వెంకన్న సన్నిధిలో రాజకీయాలను సహించం

**ఐదేళ్లు బందరును బందిపోటులా దోచుకున్నారు**

**గంజాయి బ్యాచ్‌ను వెంటేసుకుని చేయని అరాచకం లేదు**

**తిరుమల స్వామివారితో రాజకీయాలు చేయాలని చూస్తున్నారు**

**డిక్లరేషన్ ఇచ్చి దర్శనం చేసుకోవడానికి ఇబ్బందేంటి?**

**వెంకన్నతో డ్రామాలాడొద్దని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తిరుమల వెంకన్నతో నాటకాలాడితే ఊరుకునేది లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. తిరుమలపై రాజకీయ డ్రామాలాడొద్దని, డిక్లరేషన్ ఇచ్చి దర్శనం చేసుకోవాలని సూచిస్తే.. ఏదో జరిగిపోయినట్లు జగన్ రెడ్డి రాద్ధాంతం చేయడంపై మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలు తిరుమల ప్రతిష్టను దెబ్బతీశారు. రాజకీయాలకు అడ్డాగా మార్చుకున్నారు. చివరికి కోట్లాది మంది భక్తులు ఎంతో ప్రీతిపాత్రంగా భావించే స్వామి వారి ప్రసాదంలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడానికి సిగ్గుపడాలి. జేఈవో తిరువీధుల్లో రౌడీలా లుంగీ కట్టుకుని తిరుగుతాడా? అన్యమతస్థుడైన వ్యక్తిని టీటీడీ ఛైర్మన్గా నియమించడాన్ని ఏమనాలో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని రిపోర్టులు చూపిస్తే వైసీపీ నేతలంతా గుంపులుగా చేరి గూండాగిరి చేయాలని చూస్తున్నారు. జగన్ రెడ్డి తిరుమల పర్యటన పేరుతో డ్రామాలాడి.. ఉద్దేశ్య పూర్వకంగానే విత్ డ్రా చేసుకున్నారు. తిరుమల దర్శనానికి వస్తానంటే ఎవరు అడ్డుకున్నారో సమాధానం చెప్పగలరా? తిరుమలలో రాజకీయ ర్యాలీలకు అనుమతి లేదంటే.. అడ్డుకున్నారంటూ నీతిమాలిన రాజకీయం చేస్తున్నారు. నిజంగానే జగన్ రెడ్డికి స్వామివారిపై భక్తి ఉంటే ఐదేళ్లలో ఒక్కసారి కూడా సతీసమేతంగా ఎందుకు దర్శించుకోలేదో సమాధానం చెప్పాలి. డ్రామాలు, నాటకాలకు తిరుమలను అడ్డాగా చేసుకుంటామంటే ఏఒక్కరూ సహించబోరని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలి. అహింస గురించి పేర్ని నాని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది.

ఐదేళ్ల పాటు గంజాయి బ్యాచ్‌ను వెనకేసుకుని సాగించిన అరాచకాలు మరిచిపోయారా? చేసిన దాడులు మరిచిపోయారా? మీ దుర్మార్గాలను మీరు మరిచిపోయినా.. ప్రజలు మరచిపోలేదని గుర్తుంచుకోవాలి. వ్యక్తిగత విషయాల గురించి పేర్ని నాని నోరు జారే ముందు కాస్త ఆలోచించాలని హెచ్చరించారు. వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడితే సహించం. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంయమనంతో ఉన్నారు. మా మంచి తనాన్ని అలుసుగా తీసుకుంటే తీవ్ర పరిణామాలుంటాయని గుర్తుంచుకోవాలి. ఐదేళ్లుగా నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల పేరుతో జరిగిన భూ దందాలు, భూ సేకరణ పేరుతో చేసిన దోపిడీలు, వసూళ్లు, కమిషన్ల లెక్కలు తేలుస్తామని పేర్ని నానిని హెచ్చరించారు.

## బ్రాహ్మణుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జాతీయ అధ్యక్షుడు, గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, పి. వి. ఫణి కుమార్ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రని మర్యాదపూర్వకంగా కలుసుకుని బ్రాహ్మణుల సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.... బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, యువ నేస్తం కింద వేదం చదువుకున్న వేద పండితులకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే ప్రైవేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు ధూప దీప నైవేద్యాల కింద పారితోషికం ఇవ్వడం జరుగుతోందని, నిరుపేద బ్రాహ్మణులకు ఇంకా అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తాము అన్నారు. బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## అన్నసమారాధన ప్రారంభించిన డాక్టర్ గీతా బాయి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం మచిలీపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గణపతి నవరాత్రుల సందర్భంగా 4000 మందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి సమారాధన ప్రారంభించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవమానాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన మహాకవి జాషువా



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడ్డ జాషువా అవమానాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన మహాకవి అని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కైతేపల్లి దాస్ అన్నారు. నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతిని చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, దళిత ఐక్యవేదిక నేత బుల్లా కిషోర్, ప్రజా కళాకారులు బోలెం రామారావు, చాట్రగడ్డ శ్రీనివాసుడు, విశ్రాంత ఏఈ ఎబి. శంకరరావు, ఉప్పల సాంబశివరావు, చల్లపల్లి శ్రీనివాసరావు, ఏపి.చంద్రశేఖరరావు, మేరుగు రమేష్, పసుపులేటి రోశయ్య పాల్గొన్నారు.

## పలువురికి వెంకట్రామ్ పరామర్శ

**కోడూరు, మేజర్ న్యూస్ :** మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లిలో పలువురిని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. గ్రామ ప్రముఖులు, మాజీ మునసబు అరజా వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స అనంతరం కోలుకొంటున్న చోడగం నవీన్ ను వెంకట్రామ్ పరామర్శించారు. కాలు ఫ్రాక్చర్ అయి ఇంటి వద్ద కోలుకొంటున్న తోట నరేష్ ను వెంకట్రామ్ పరామర్శించారు. ఇటీవల పాముకాటుకు గురై చికిత్స అనంతరం ఉప్పే శివపార్వతిని వెంకట్రామ్ పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, గ్రామ ప్రముఖులు అరజా కిరణ్ కాంత్, కూటమి నాయకులు అరజా రాధిక, బాదర్ల లోలాక్షు నాయుడు, గొర్రెపాటి నాగేశ్వరరావు, మారుబోయిన సుబ్బారావు, పంద్రాజు సత్యనారాయణ, భోగాది లంకేశ్వరరావు, గోళ్ళ శ్రీను, కేతరాజు శ్రీనివాసరావు ఉన్నారు.

# వైసీపీ పతనానికి గ్రాడ్యుయేట్లు నాంది పలికారు



**కోడూరు, మేజర్ న్యూస్ :** వైసీపీ పతనానికి గ్రాడ్యుయేట్లు నాంది పలికారని లిడ్ కాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు అన్నారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ క్షేత్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాణిక్యాలరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ దిగజారి సాగించిన నీఛమైన పరిపాలన చూసి అసెంబ్లీ ఎన్నికల ముందే పట్టభద్రులు టీడీపీకి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం అందించారన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజల సమస్యలు పరిష్కరించే పవిత్రమైన ఉభయ సభలకు జగన్ రౌడీలు, దొంగలను పంపితే, చంద్రబాబు విద్యావంతులకు, ఉన్నత భావాలు కలిగిన వారికి అవకాశం కల్పించారన్నారు. పెద్దల సభకు జగన్ పంపిన దువ్వాడ శ్రీనివాస్, అనంతబాబు, లేళ్ల అప్పిరెడ్డి సాగించిన వ్యవహారాలు రాష్ట్ర ప్రజలు స్పష్టంగా గమనించారన్నారు. ఎన్డీఏ కూటమి సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, ఉభయసభల ప్రతిష్ట కాపాడేందుకు ఉత్తమ అభ్యర్థులను ఎంపిక చేస్తోందన్నారు. ఉమ్మడి కృష్ణా ఉమ్మడి గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న విద్యావంతుడు, న్యాయవాది, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు ఘన విజయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఘన విజయం కోసం అత్యధిక సంఖ్యలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకట గిరి, నియోజకవర్గంలోని కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ నూతన చైర్మన్ కొనకళ్ళ నారాయణ, లీడ్ క్యాప్ నూతన చైర్మన్ పిల్లి మాణిక్యాలరావులకు ఘనంగా సన్మానం చేశారు.



## వైభవంగా బాబా జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** షిరిడి సాయి బాబా వారి జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ బాబా వారి ఆలయం, కొత్తపేటలోని షిరిడి సాయి ఆలయం, బందలాయిచెరువలోని జ్ఞాన స్థాయి మందిరం, 9 వ వార్డులోని అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో, సాయి మందిరం బాబా వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బాబా వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, ఆవు పాలతో అభిషేకాలు, హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో సామూహిక సత్య వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, బాబా వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున ఆ యా ఆలయాల్లో కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. పులిగడ్డలోని బాబా ఆలయం, 9 వ వార్డులోని సాయి మందిరంలో కలిపి 12 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

## మర్యాదపూర్వకంగా సన్మానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం పెదపాలెం గ్రామస్థులు వ్యాపార రీత్య గోవాలో స్థిరపడిన ప్రముఖుడు కర్రా వేణు అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి రాజా లను సత్కరించారు. శనివారం మండలి బుద్ధప్రసాద్ నివాసంలో కర్రా వేణు మర్యాదపూర్వకంగా కలిసి బుద్ధప్రసాద్, రాజా లను దుసాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్చూరి సుభాష్ చంద్రబోస్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ ఎస్.సి సెల్ జిల్లా నాయకులు కర్రా సుధాకర్, పార్టీ నాయకులు మేడికొండ రవిబాబు, తెలుగు యువత నాగాయలంక మండల అధ్యక్షులు మేడికొండ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ మార్పు కోరుకున్న మహాకవి గుర్రం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సమాజంలో మార్పు కోరుకున్న మహా కవి గుర్రం జాష్వా అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం కవి గుర్రం జాష్వా జయంతి వేడుకలను మండలి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యుజన వికాస సమతి అధ్యక్షులు మండలి రాజాల ముఖ్య అతిథిగా పాల్గొని జాష్వా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి బుద్ధప్రసాద్ మాట్లాడారు. తెలుగు సాహితీ లోకంలో ఉన్నతమైన స్థాయికి చేరుకుని వ్యక్తి గుర్రం జాష్వా అన్నారు. తన రచన ద్వారా కుల వివక్షపై పోరాటం చేశారని, జాష్వా రచనలకు భారత ప్రభుత్వం ద్వారా పద్మభూషన్ పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా కళాప్రపూర్ణ పురస్కారం లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పర్చూరి సుభాష్ చంద్రబోస్, దివిసీమ లలితా కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు కర్రా సుధాకర్, కమ్మిలి సుబ్రహ్మణ్యం, శోభిల ఏడుకొండలు, యలవర్తి ఆది, కొల్లూరి ఇమ్మానియేలు, మేడికొండ విజయ్, కటికల అప్పారావు, మేడికొండ రవిబాబు, రేపల్లె అంకినీడు, పులిగడ్డ నాంచారయ్య, కొట్టె విజయ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.